# హెల్తీపై హాస్పిటల్‌లో మూడు క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతం





సూర్యాపేట, 11 అక్టోబర్ (ధర్మఘంట):

జిల్లాకేంద్రంలోని హెల్తీపై హాస్పిటల్‌లో ఇటీవల మూడు వృద్ధ పేషెంట్లకు జరిగిన క్లిష్టమైన తుంటి ఎముక శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయి. వయసు, షుగర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అనేక సమస్యలున్న ఈ కేసులు డాక్టర్ల సమన్వయంతో సక్సెస్ కావడం విశేషం.

మొగుళ్ల ముత్తయ్య (95 సంవత్సరాలు) %–%
శాలిగౌరారం, నల్గొండ జిల్లా
నిర్ధారణ: కుడి తుంటి ఫ్రాక్చర్
పరిస్థితి: రెండు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇప్పటివరకు రక్తం పలుచగా చేసే మందులు వాడుతున్నారు.
సవాళ్లు: బ్లడ్ కోగ్యులేషన్ ఫ్యాక్టర్లు అసాధారణంగా ఉండటంతో (రక్తం కట్టడానికి ఎక్కువ సమయం పడటం) వెంటనే సర్జరీ సాధ్యం కాలేదు.
చర్యలు: 5 రోజుల పాటు చికిత్స ఇచ్చి బ్లడ్ కోగ్యులేషన్ స్థిరపరిచి, కుడి తుంటి బాల్ రీప్లేస్‌మెంట్ సర్జరీ విజయవంతంగా చేశారు.
ఫలితం: 95 ఏళ్ల వయసులో ఈ సర్జరీ సక్సెస్ అవ్వడం అరుదైన విషయం. హెల్తీపై హాస్పిటల్ వైద్యుల బృందం చేసిన కృషికి పేషెంట్ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

మామిడి లింగయ్య (70 సంవత్సరాలు) – ఇమాంపేట, సూర్యాపేట జిల్లా
నిర్ధారణ: ఎడమ తుంటి ఫ్రాక్చర్
పరిస్థితి: షుగర్, హై బీపీ, బ్రెయిన్ స్ట్రోక్ వంటి పాత సమస్యలతో బాధపడుతూ, మందులు రెగ్యులర్‌గా తీసుకోలేదు.
సంఘటన: అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయి తుంటి ఎముక విరిగింది.
చర్యలు: బ్రెయిన్‌లో మళ్లీ ఇష్యూ గుర్తించి ట్రీట్మెంట్ ఇచ్చి, రిస్క్ తీసుకుని శస్త్రచికిత్స విజయవంతంగా చేశారు.

పగడాల రోషమ్మ (70 సంవత్సరాలు) – నసీంపేట, సూర్యాపేట జిల్లా
నిర్ధారణ: కుడి తుంటి ఫ్రాక్చర్
పరిస్థితి: RBS 502 mg/dl, BP కూడా అసాధారణం.
చర్యలు: ఇన్సులిన్ ద్వారా షుగర్ స్థిరపరిచి, మందులతో BP కంట్రోల్ చేసి, తర్వాత రైట్ హిప్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.

హెల్తీపై హాస్పిటల్, సూర్యాపేట వైద్య బృందం నైపుణ్యం –సంతృప్తికరమైన ఫలితం. సంయుక్త వైద్య బృందం కృషి
ఈ మూడు పేషెంట్లు వయసు, అనుబంధ వ్యాధులు, మరియు క్లిష్టమైన ఫ్రాక్చర్‌ల కారణంగా మేజర్ రిస్క్ కేసులుగా పరిగణించబడ్డాయి.
హెల్తీపై హాస్పిటల్ ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, అనస్థీషియా, న్యూరో, కార్డియో విభాగాల వైద్యుల సమన్వయంతో ఈ సర్జరీలు విజయవంతమయ్యాయి.
ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో ఈ శస్త్రచికిత్సలు నిర్వహించబడ్డాయి.

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు






కమలాపూర్: అక్టోబర్ 12 (ధర్మఘంట)

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో రోడ్డులు గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక మార్లు అధికారులకు తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. అయితే ఎన్ని సార్లు అధికారులకు తమ ఇబ్బందులు తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజలు ప్రదీప్ రెడ్డి నీ సంప్రదించి తమ ఇబ్బందులు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డును మరమ్మతులు చేపించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుతం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి చోద్యం చూస్తుందని,ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలం అయిందని ,బీసీ లకు 42 శాంతం రిజర్వేషన్ పేరుతో ఇంకా బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు.హనుమకొండ నుండి శనిగరము వెళ్ళే రోడ్డు అద్వాన పరిస్థితి కి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి సొంత ఖర్చులతో మరమ్మతులు చేపించానని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఉర్సు ఉత్సవాలు



నల్గొండ :అక్టోబర్ 12( ధర్మఘంట)

నల్లగొండ జిల్లా కేంద్రంలో హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు సీనియర్ అడ్వకేట్ ఎస్ ఆర్ టాగోర్ ,బీఎస్పీ పార్టీ రాష్ట నాయకులు ఏం డి మసీయుద్దిన్ %ంష ర్% విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ పాల్గొని ప్రత్యేక పూజల చేయడం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని మత సామరస్యాన్ని చాటాలని,జిల్లా ప్రజలు అందరూ సోదర భావం తో కలిసి ఉండాలని తెలిపారు.

## రిటైర్డ్ ఐపీఎస్ కు ఘన సన్మానం

నల్గొండ: అక్టోబర్ 12( ధర్మఘంట)



30 సంవత్సరాల క్రితం ఆ ఆఫీసర్ చేసిన సాయాన్ని వారు మరువలేదు.ఆయన చేసిన సహాయం ద్వారా లబ్ది పొందిన వారు ఆ అధికారిని గుర్తు పెట్టుకుని 30 సంవత్సరాల తర్వాత సన్మానించారు.ఆయనే 1995 లో నల్లగొండ జిల్లా కలెక్టర్ గా సేవలు అందించిన ఏ.విద్యాసాగర్ .అప్పట్లో ఆ కలెక్టర్ చిన్న బొజ్జ కుటుంబం వారికి ఎస్సీ సబ్ ప్లాన్ ల నుంచి మామిడి తోటను సాంక్షన్ చేసి బోర్లు వేయించారు.కలెక్టర్ చేసిన సాయంతో ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుని అభివృద్ధి పథంలో ముందుకు పోయారు.అయితే ఆ జ్ఞాపకాలు గుర్తుంచుకొని చిన్న బొజ్జ కుటుంబం వారు కృతజ్ఞతగా రిటైర్డ్ ఐఏఎస్ ను సన్మానం చేసి స్వాగతం పలికి వారికి ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను ఉన్నత చదువు పట్ల శ్రద్ధ చూపేటట్లు ప్రేరేపించాలి,చదివించాలి అని మనం ఎలాగైతే గతంలో ఇంకో ఆఫీసర్ నుంచి నుంచి సాయం తీసుకున్నాము రేపు మన పిల్లలు కూడా ఇంకొకరికి ఆఫీసర్ హోదాలో సాయం అందించేలా చేయాలి అని వివరించారు మీరు ఇలా చేస్తే మీ పిల్లల భవిష్యత్తు మీ భావితరాల భవిష్యత్ మెరుగుపడుతుందని చెప్పారు ఇవి పాటించాలని వివరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్ గారిదంపతులు మరియు చిన్న బొజ్జ కుటుంబ సభ్యులంతా భారీ ఎత్తున హాజరయ్యారు

## చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం



నకిరేకల్: అక్టోబర్ 12 (ధర్మఘంట)

కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ప్రతీ ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, నార్కెట్‌పల్లి మండలంలోని అమ్మనబోల్, పల్లెపహాడ్, బెండలపాడ్, నక్కలపల్లి గ్రామంలో IKP ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..


## టీఎన్జీవో నేతలు పుట్టిన రోజు శుభాకాంక్షలు



నల్గొండ అక్టోబర్ 12 (ధర్మఘంట)

పేదల పెన్నిధి జనహృదయ నేత నల్గొండ జిల్లా ఉద్యోగుల రాధాసారధి టీఎన్జీవో నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు ఎస్సీ ,ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ కుమార్.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కామల్ల నరేష్ జిల్లా కార్యదర్శి సింగారం అశోక్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికల సమావేశానికి జిల్లా ఇంచార్జి బిస్వారంజాన్ మొహంతి




నల్గొండ: అక్టోబర్ 12 (ధర్మఘంట)

AICC సెక్రటరీ సంపత్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు MLC కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్య పరిశీలకులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవి దళితులకు కేటాయించాలని దళిత సంఘాల నాయకుడు,జిల్లా TPCC వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య కాంగ్రెస్ ముఖ్య నాయకులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు జిల్లా ముఖ్య పదవులను కేటాయించాలని కోరానని, కాంగ్రెస్ నాయకులు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు.

## దైద రవీందర్ కి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలి

నల్గొండ అక్టోబర్ 12 (ధర్మఘంట)




టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్న సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిచి, తను ఆర్థికంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉండి,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ నీ వీడకుండా కార్యకర్తలను కాపాడుకునీ ఉన్న దైద రవీందర్ జిల్లా అధ్యక్ష పదవికి అర్హుడు అని పలువురు నాయకులు అన్నారు.జిల్లా అధ్యక్ష పదవికి కోసం జరిగిన ఎన్నికల సమావేశానికి హాజరైన నాయకులకు ఈ సందర్భంగా కార్యకర్తలు వినతి పత్రం ఇచ్చారు.

